# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 118 | శుక్రవారం, 27 మార్చి 2026 | పేజీలు : 4





## తెరపైకి మరో రామాయణం

- వాల్మీకి రామాయణ పోస్టర్ విడుదల

4లో








శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోరమే..
సహస్ర నామ తత్తుల్యం రామ నామ నరాననే..

## శ్రీరామ నవమి

### శుభాకాంక్షలు



**ఉప్పలంచి నరేందర్**

ఎడిటర్ మన చౌరాస్తా,
తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు,
జనగామ జిల్లా

# వేసవిలో జాగ్రత్తగా ఉండాలి

- **అధికారులు తగు చర్యలు తీసుకోవాలి**
- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**




**నమస్తే, జనగామ :** వేసవి ఎండల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వాతావరణ మార్పులు, ప్రజా ఆరోగ్యం అనే అంశం మీద పోలీస్, వైద్య ఆరోగ్యం, వ్యవసాయ, గ్రామీణభి వృద్ధి శాఖ, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ శాఖ, తదితర శాఖలకు సంబంధించిన అధికారులతో కలెక్టర్ జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. వడ దెబ్బకి ఎలాంటి నష్టాలు కలగకుండా శాఖల వారీగా వారి పరిధిలో తీసుకోనున్న యాక్షన్ ప్లాన్ ను కలెక్టర్ ముందుగా ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్, ప్రభుత్వ విద్యార్థులకు, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు, ఆశ వర్కర్ లకు, ఒఆర్ఎస్ ప్యాకెట్ లు అలాగే వడ దెబ్బ కి సంబంధించిన మందులను పంపిణీ చేయాలన్నారు. అన్నీ జీపీ, వార్డుల్లో, బస్ స్టేషన్ల లో, పోలీస్ స్టేషన్, నిర్మాణాలు జరిగే ప్రాంతాల లో, లేబర్ అడ్డా ల వద్ద కూలి పని చేసే కార్మికుల కోసం చలి వేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. వడ దెబ్బకు గురి అయ్యే అవకాశం ఉన్నవారిని అనగా చిన్న పిల్లలు, అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి గ్రాస్తులను ఉందుగానే గుర్తించి వారికీ తగు జాగ్రత్తలు తీసుకునేలా ఆరోగ్య కార్యకర్తల ద్వారా తెలియచేయాలనీ సూచించారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్య సంస్థ లలో,అంగన్వాడీ కేంద్రాలలో ORS పాకెట్స్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక వార్డ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకూడదని, ముఖ్యం గా పిల్లలు, వృద్దులు, గర్భిణీ లు చాలా జాగ్రత్త గా ఉండాలన్నారు. తరచుగా తాగునీరు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, లేదా ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవలసిన చర్యలపై.. ప్రజలకు ఎప్పటికప్పుడు... అవగాహన కలిగించాలని వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ తెలిపారు. తీవ్రమైన ఎండ, వడ దెబ్బను ఎదుర్కొనేందుకు ప్రజలు చెయవలిసిన వి, చేయకూడని జాగ్రత్తలను తెలిపే పోస్టర్ అలాగే వేసవి లో పశు సంరక్షణ కి సంబందించిన పోస్టర్లను ఈ సందర్భంగా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశం లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ఏసీపీ పండరి చేతన్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, ఆర్డీఓ, జిల్లా వ్యవసాయ అధికారి, విద్యుత్ శాఖ ఎస్ఈ పాల్గొన్నారు.



## బచ్చన్నపేటలో కలెక్టర్ పర్యటన

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** గురువారం జిల్లాలోని బచ్చన్నపేట మండల పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది రిజిస్టర్, ఓపి రిజిస్టర్, పిల్లల వార్డు, ఇన్ పెషేంట్ వార్డులను, మందుల నిల్వలను పరిశీలించారు. రాఘవాపూర్, మన్సాన్ పల్లి, లింగంపల్లి, కొన్నె, రామచంద్రాపురం, ఇటిక్యాల పల్లి గ్రామాల్లో జరుగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పర్యవేక్షించారు. మన్సాన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, తనిఖీ చేపట్టారు.



## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు : డీసీపీ

**లింఘాలఘణపురం, మన చౌరాస్తా :** తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ సూచించారు. అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం లింగాలఘణపూర్ ఎస్సై శ్రవణ్ కుమార్, సర్పంచ్ కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి డీసీపీ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మైనార్లకు వాహనాలు ఇవొద్దని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే 100 మంది ధ్విచక్ర వాహనాదరులకు హెల్మెట్లను అందజేశారు.



## సోమన్న ఆలయంలో ఆరుద్రోత్సవ వేడుకలు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయంలో అత్యంత వైభవోపేతంగా ఆరుద్రోత్సవ కార్యక్రమం వైవోపేతంగా నిర్వహించారు. మేళ తాళాల మధ్య భజన సంకీర్తనల మధ్య స్వామివారికి పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు విశేష పుష్పాలంకరణ గర్భాలయ దీపోత్సవం విశేష హారతులు నక్షత్ర హారతి మంత్రపుష్పము తీర్థ ప్రసాద వితరణ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, దేవాలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న మరియు ముఖ్య అర్చకులు దేవగిరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధాలతో ఉద్యమాలను అడ్డుకోలేరు

- **చేర్యాల జేఏసీ నేతల అరెస్టు అప్రజాస్వామికం**
- **జనగామ ఎమ్మెల్యే పల్లా**



**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన గన్ పార్క్ వద్ద, చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న జేఏసీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడంపై జనగామ శాసన సభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అమరవీరుల సాక్షిగా జరుగుతున్న ఈ నిర్బంధకాండ ప్రస్తుత ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట అని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను వ్యక్తం చేసే హక్కు ప్రజలకు లేదా అని, తెలంగాణ ఆకాంక్షలకు నిలయమైన అమరవీరుల స్మారకం వద్ద తమ ఆవేదనను వెళ్లబోసుకునే ప్రయత్నం చేస్తే, అక్రమ అరెస్టులతో ప్రభుత్వం వారి గొంతు నొక్కాలని చూడటం అత్యంత శోచనీయం. ఎన్నికల ప్రచార సమయంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో, కొమురవెల్లి మల్లన్న సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీని, మరియు ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం చేసిన దీక్షను కూడా ఆయన గుర్తు చేశారు. 'కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తాం..' అని నాడు మాట ఇచ్చి, నేడు ఆ హామీని గాలికొదిలేయడం చేర్యాల ప్రజలను వంచించడమేనని. చేర్యాల ప్రాంతానికి ఉన్న అన్ని అర్హతలను పరిగణనలోకి తీసుకుని, తక్షణమే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని తాను శాసనసభ వేదికగా నాలుగు పర్యాయాలు విన్నవించినా, ప్రభుత్వం కనికరించకపోవడం దారుణమన్నారు. గన్ పార్క్ వద్ద అరెస్టు చేసిన జేఏసీ నేతలను, విద్యార్థులను మరియు ఉద్యమకారులను ఎటువంటి నిబంధనలు లేకుండా తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి చేర్యాల ప్రజల ఆకాంక్షను నెరవేర్చే వరకు ఈ పోరాటం ఆగదని. బాధితుల పక్షాన అసెంబ్లీ లోపల, బయట నా పోరాటం కొనసాగుతుందన్నారు.

**పోలీసులకు ఆరోగ్య భద్రత కల్పించాలి**

ప్రజలందరికి భద్రత గా ఉండే పోలీసులకు ఆరోగ్య భద్రత కరువైందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీలో ప్రశ్నించారు. తక్షణమే పోలీసుల ఆరోగ్య భద్రతపై చర్యలు తీసుకోవాలని, అలాగే ఖాళీగా ఉన్న పోలీస్ ఉద్యోగలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## పరిశుభ్రంగా ప్రత్యేక దృష్టి పెట్టాలి

**తరిగొప్పుల, మన చౌరాస్తా :** మండలం కేంద్రంలోని పిఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను జీసీడివో గౌసియా బేగం గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను, మరుగుదొడ్లు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని నీటి సౌకర్యాలను పరిశీలించి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వంటపాత్రలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి పాఠశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాలెపు విజయ, ఉపాధ్యాయులు గాదె జోసఫ్ బేబీ,యూసఫ్ పాషా,అమర్నాథ్, పద్మ కవిత,శ్రీనివాస్, రవి, శ్రీనివాస్ పిఆర్పి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







# జిల్లా పరిషత్ సీఈఓ శేషాద్రి పర్యటన

**భీమదేవరపల్లి , మన చౌరాస్తా :** జిల్లా పరిషత్ సీఈఓ శేషాద్రి ఈరోజు భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ, భీమదేవరపల్లి గ్రామ పంచాయతీలను సందర్శించారు. కొత్తకొండ గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న వి.ఓ (VO) భవన పనులను కూడా సమీక్షించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. భీమదేవరపల్లి గ్రామ పంచాయతీలో నర్సరీ, చేపల చెరువు అభివృద్ధి పనులను సందర్శించారు. ఈ సందర్భంగా ఈజీఎస్ (EGS) వేతన కార్మికులతో మాట్లాడి, వారికి కల్పిస్తున్న సదుపాయాలు, వేతనాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న కంపౌండ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, గ్రామ సర్పంచ్‌లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# పాఠశాలకు లైబ్రరీ బీరువా వితరణ

**జనగామ, మనచ చౌరాస్తా :** జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ధర్మకంచలో చదువుకున్న 1999-2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు గురువారం లైబ్రరీ బీరువాను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం కనకయ్య మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు లైబ్రరీ బీరువా అందజేయడం హర్షనీయమన్నారు. తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపతి, అనిత, శ్రీనివాస్, లక్ష్మి, చంద్రకళ, ఉమాదేవి, శేషుకుమార్, లింగం, విజయ్, నిర్మల, లలిత, ఆంజనేయులు, పూర్వ విద్యార్థులు గాదరి సుధాకర్, సల్లా రవీందర్, యామసాని గోపి, చింతకింది విజయ్ కుమార్ పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం కలెక్టర్‌కు వినతి

**కమలాపూర్ , మన చౌరాస్తా:** హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజీని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటమ్ ఝాన్సీ రాణి, రవీందర్ కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండలంలోని గూడూర్, మర్రిపల్లిగూడెం, కమలాపూర్ గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్న సుమారు 400 డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయాల వద్ద పెండింగ్‌లో ఉన్న శానిటేషన్, విద్యుత్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వారు కలెక్టర్‌ను కోరారు.అలాగే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఎంక్వైరీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సరైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచనలు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజీ మాట్లాడుతూ, లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, అవకతవకలు చోటుచేసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. అర్హులైన వారికి మాత్రమే ఇళ్లు కేటాయించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వారోత్సవాలు ప్రారంభం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా-** :సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా భీమదేవరపల్లి మండలంలో వర్ధంతి వారోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఏప్రిల్ 2న ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న వీరత్వం, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలను స్మరించుకుంటూ పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు. ముఖ్యంగా యువతకు ఆయన జీవితం ద్వారా స్ఫూర్తినిచ్చేలా ప్రసంగాలు, చర్చలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమం ప్రారంభంలో పాపన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించనున్నారు. అనంతరం ప్రముఖులు ఆయన జీవిత విశేషాలు, చరిత్రలో ఆయన స్థానం, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిపై ప్రసంగించనున్నారు. అదేవిధంగా మండలంలోని గ్రామాల నుండి వచ్చే నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేయనున్నారు.ఈ వర్ధంతి వారోత్సవాలు ఒకరోజుతో ముగియకుండా, వారంపాటు వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలతో కొనసాగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ప్రజల్లో చరిత్ర పట్ల అవగాహన పెంచడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదర భావం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు బుర్ర సమ్మయ్య ఆధ్వర్యంలో జరగనుండగా, ప్రధాన కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, మండల కార్యదర్శి గోపగోని సుమన్, అసోసియేషన్ అధ్యక్షుడు మార్క అనిల్ కుమార్, భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమార్, సర్పంచ్‌లు సురేష్, తిరుపతి,స్వామి,కాసగోని రవీందర్, బుర్ర సమ్మయ్య, వొళ్ళాల రాజమౌళి, పుదరి రవీందర్, జాన ప్రవీణ్,తిరుపతి తదితర నాయకులు పాల్గొననున్నారు.మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.





# హుస్నాబాద్‌లో విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల ధర్నా


**హుస్నాబాద్, మన చౌరాస్తా :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట విద్యుత్ ఆర్టిసన్ కార్మికులు ధర్నా నిర్వహించారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న సుమారు 19,000 మంది ఆర్టిసన్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఏపిఎస్ఇబి సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులు మాట్లాడుతూ, తమకు జేఎల్ఎం, సబ్ ఇంజనీర్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులుగా పదోన్నతి అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే అన్ మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్‌లో పనిచేస్తున్న కార్మికులను ఆర్టిసన్లుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా మిగిలిపోయిన కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, వచ్చే నెల 8వ తేదీ లోపు స్పందన లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 వేల మంది విద్యుత్ కార్మికులు మెరుపు సమ్మెకు దిగుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# సామ్రాట్ అశోక్ జయంతి జరుపుదాం

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : దేశ చరిత్రలో అహింస, ధర్మం, సమానత్వానికి ప్రతీకగా నిలిచిన సామ్రాట్ అశోక్ జయంతిని జాతీయ పండుగగా గుర్తించి ఘనంగా నిర్వహించాలని పలు వర్గాలు, సామాజిక సంస్థలు పిలుపునిస్తున్నాయి. భారతదేశాన్ని శాంతి, సద్భావనల మార్గంలో నడిపించిన మహానేతగా అశోక్ చిరస్థాయిగా నిలిచారని పేర్కొంటున్నారు. కళింగ యుద్ధం అనంతరం హింసను త్యజించి ధర్మాన్ని ఆచరించిన అశోక్, ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకుని పరిపాలన సాగించారు. మత సహనం, సమాన హక్కులు, సామాజిక న్యాయం వంటి విలువలను ఆయన బలంగా ప్రోత్సహించారు. ఈ విలువలు నేటి సమాజానికి అత్యంత అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అశోక్ బౌద్ధమతాన్ని స్వీకరించి బౌద్ధం వ్యాప్తికి చేసిన కృషి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఆయన సందేశాలు శాంతి, అహింస, మానవతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం సామ్రాట్ అశోక్ జయంతిని జాతీయ పండుగగా అధికారికంగా గుర్తించి దేశవ్యాప్తంగా ప్రభుత్వ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి యువతకు అశోక్ ఆదర్శాలను పరిచయం చేయాలని సూచిస్తున్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని అశోక్ బోధించిన విలువలను ఆచరణలో పెట్టాలని, సమాజంలో శాంతి, ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిస్తున్నారు. సామ్రాట్ అశోక్ జయంతిని జాతీయ పండుగగా జరుపుకోవడం ద్వారా దేశ చరిత్రలోని గొప్ప వారసత్వాన్ని గుర్తుచేసుకుంటూ, భావితరాలకు స్ఫూర్తిని అందించే అవకాశం కలుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# వాల్మీకి రామాయణ పోస్టర్ విడుదల

భారతీయ ఇతిహాసం రామాయణాన్ని వెండితెరపై మరోసారి ఆవిష్కరించేందుకు సిద్ధమవుతుంది జాతీయ అవార్డు గ్రహీత, దర్శకురాలు భావనా తల్వార్. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం 'వాల్మీకి రామాయణం'. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ గురువారం విడుదల చేశారు. భక్తి మరియు భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ఉన్న ఈ పోస్టర్ ప్రస్తుతం సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శ్రీరాముడి పాదాలను చూపించడం విశేషం. 'పర్వతాలు ఉన్నంత కాలం, నదులు ప్రవహించినంత కాలం రామాయణం జీవించే ఉంటుంది' అనే శక్తివంతమైన క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. చాలా ఏండ్ల తర్వాత భావనా తల్వార్ మెగాఫోన్ పట్టి ఈ సినిమా తెరకెక్కిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తుండగా.. బినోద్ ప్రధాన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. రసూల్ పూకుట్టి సౌండ్ డిజైన్ అందిస్తున్నాడు. ఆనంద్ నీలకంఠన్ మరియు చంద్రప్రకాష్ ద్వివేది కథను అందిస్తున్నారు. మరోవైపు ఈ భారీ పౌరాణిక చిత్రం గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**